కథ

# వర్తమాన చిత్రపటం


డా॥ బి.వి.ఎన్. స్వామి

**భూమి నా తల చుట్టు గిర్రుమని తిరిగింది. బయటి వెలుతురు, ఒంట్లోని వేడి తగ్గినయి. భూమి ఆప్యాయంగా నన్ను తనలోకి లాక్కుంది. స్తంభించిన మెదడుతో కాయం కొయ్యబారింది. కాసేపట్లోనే చలనం. నాలు గడుగులు ముందుకేసి చెట్టుపక్కనే ఉన్న బండరాతిపై పడుకొని కళ్ళు మూసుకున్నా. చల్లగాలికి బదులు కమురువాసన, కాలుతున్న చిటపటలు మనసును తాకినయి. నేనెక్కడున్న? ఎందుకున్నా? అనే ఆలోచనలకు సమాధానంగా స్మశానం కనిపించింది. సుదీర్ఘ పయనం చేసిన బాటసారి ఇక్కడ ఏమయిండు?**

ఆమె మరణం నన్ను స్మశానానికి కట్టివేసింది. దహనానంతరం వచ్చినవారంతా చెల్లాచెదరయ్యారు. నేనొక్కడిని, ఒంటరిగా ఆమె అనుభూతుల వలయంలో పడి దుఃఖిస్తూ కూర్చున్నా. మరణం ఇంత వేదనను కలిగిస్తుందా? ఎన్నాళ్ళీ వేదన నిలుస్తుంది? ఆలోచనలతోనే బైక్ స్టార్ట్ చేసాను. అంత్యక్రియలకు వచ్చిన అందరిలోనూ నిర్వేదం, వైరాగ్యం కనిపించాయి. ప్రాథమికంగా చావునెవరు కాంక్షించరు. అనివార్యంగానైనా అంగీకరించక తప్పని ఒకానొక వాస్తవం అది. ఆలోచిస్తూ వెళుతున్న నాకు, రోడ్డుకడ్డంగా పెద్ద సమూహం ఎదురైంది. ముందుకెళ్ళడానికి మార్గం లేదు.

కదులుతున్న సమూహం ఆగింది. ఆ గుంపు వద్దకు పోయిన. నలుగురి భుజాలపైనున్న పాడె స్పష్టంగా కనపడింది. భుజాలపై నుండి నెమ్మదిగా రోడ్డుపై దింపిం్రడు. రోడ్డు చితిగా మారింది. దానిపై సమైక్యాంధ్ర దిష్టిబొమ్మతో కూడిన పాడెను పెట్టి అంటించిం్రడు. మంటలు ఉవ్వెత్తున ఎగసినయి. జై తెలంగాణ నినాదం అంతకంటె ఎత్తుగా ఎగసి మారుమోగింది. ఆనందంతో కొందరు, ప్రసన్నంగా ఇంకొందరు, తన్మయత్వంతో మరికొందరు చూస్తూ, మంట చుట్టూ తిరుగుతూ కేరింతలు కొట్టారు. మరణం దుఃఖాన్నే కాదు, సంతోషాన్ని పంచుతుందని తేలింది. వారి సంతోషానికి వెనకగల యాభై సంవత్సరాల చరిత్రంతా యాదికచ్చింది. వెంటనే ఆమె గుర్తుకొచ్చింది.

ఇల్లంతా బంధువులతో సందడిగా ఉంది. ఆమె లేని లోటు కనిపిస్తుంది. అందరు భోజనాలకు కూర్చున్నారు. నాకు మాత్రం ముద్ద దిగలేదు. ఒక్కొక్కరే వచ్చి సాంత్వన వచనాలు చెవిలో ఊదారు. అవన్నీ నిలువుటద్దంపై పడ్డ నూనె బిందువుల్లా జారిపోయాయి. ఒకరి వెంట ఒకరు జారుకున్నారు. వెళ్ళిన వాళ్ళలో చిన్న బాపులు, పెద్ద బాపులు, అన్నలు, తమ్ములు, అక్కలు, వదినెలు ఉన్నారు. అలా వెళ్ళిన వాళ్ళందరు నా పాలివర్గంవాళ్ళే. ఇన్నాళ్ళూ నేను కలిసి ఉన్నది వీళ్ళతోనా? అని అనిపించింది. "మోఖా మీదనే అందరి గుణాలు బయటపడతయిరా బిడ్డా!" అని చెప్పిన నా తల్లి గుర్తుకొచ్చింది. నీ వోళ్ళందరు "ఈతాకిచ్చి





"తాటాకు గుంజెటోల్లే" అని ఈసడించిన ఆమె మాటలు జ్ఞప్తికొచ్చి నయి. నా గుండె ఎండిన మానేరు అయింది. చల్లటి చేయి నా తలపై పడింది. మా బాబు. ఆమె ప్రతిరూపం.

ఆమె గురుతుగా దాచుకోవాలనుకున్న ప్రతీ వస్తువు పనికిరానిదయింది. ఒకరోజు ఆనందాన్నిచ్చిన ఆమె అలంకరణ సామాగ్రి నేడు అంటరానిదయ్యింది. మా ముచ్చట తీర్చిన ఆమె వస్త్రాలు వెలవెలబోయాయి. పాతికేళ్ళుగా శారీరక, మానసిక ధర్మాలతో ఏక ముఖంగా సాగి ఇద్దరం ఒక్కటై ముగ్గురిగా మిగిలాం. అందుకే ఈ ఎడబాటు ఇంత కోతకు గురి చేస్తుంది.

మొన్నటికి మొన్న పక్కింటిలో జరిగిన గొడవ మా మధ్య అర్థవంతమైన విశ్లేషణకు దారి తీసింది. పరంధామయ్య, విశాలాక్షులది అన్యోన్య దాంపత్యమే. నలుగురు పిల్లలతో వారి ఇల్లు కళకళలాడుతుంది. అతని సంపాదనతో, ఇల్లు ఇంద్రలోకాన్ని మరిపిస్తుంది. కాని ఆమెకు మాత్రం ప్రతిరోజు నరకమే. అందుకే ఆ గొడవ అని తేల్చింది.

"ఇద్దరు పెద్ద మనుషులే కదా" ఎందుకు గొడవ అన్నాన్నేను.

"వాళ్ళది యాభై ఏండ్ల దాంపత్య జీవితం" అంది.

"ఇప్పటికీ గొడవలేనా" అన్నాను.

"మొదట్నుంచీ గొడవలె"

"ఎందుకు"

"ఇష్టాయిష్టాలు, ప్రయోజనాలు"

"పడనప్పుడు, విడిపోతే అయిపోవు"

"పెద్ద మనుషులందరు, ఒక ఒప్పందం జేసి వారిని కలిపి ఉంచారు"

"ఈనాడిదేంది మరి"

"అతడానాడే పెద్ద మనుషుల ఒప్పందాన్ని ఉల్లంఘించాడు. నయాన, భయాన ఆమె గొంతు నొక్కిండు"

"పడి ఉండడం అలవాటైన ఆమె, ఇప్పుడెందుకు గొడవ జేస్తుంది"

"మనిషి కనుక"

"గొడవల వల్ల అభివృద్ధి ఆగిపోతది. ఎదిగే పిల్లల చదువు కుంటుపడుతది"

"అన్నీ భరిస్తూ, ఆత్మగౌరవాన్ని చంపుకొని పడి ఉండమంటవా"

**ఆనాడే అర్థమయింది. ప్రశాంతత అనేది ఇరువురికి చెందినదని. అర్ధ నిమిలిత నేత్రాలతో నా అంతరంగాన్ని స్వాగతించింది. నా రక్తంలో హిమోగ్లోబిన్‌లా కలిసి పోయింది. నా లోపలి అల్సర్స్ పై లేపనంగా మారింది. బలహీనమైన నా మనస్సుకు ఎనగర్రగా నిలిచింది. ఇప్పుడు నేను పునాది లేని భవంతిని. దాడి చేయడమో, భరించటమో అనివార్యమైన లోకంలో నేనున్నానని భరోసా ఇచ్చేదెవరు? బాబును సాదటం ఎలా? భవిష్యత్తు ఎలా?**

గద్దించింది.

"ఇదేదో ఆంధ్ర, తెలంగాణ సమస్యలాగే ఉంది" సరదాగా అన్నాను.


"ఏ సమస్యనైనా తెగేదాక లాగవద్దు. ఇష్టం లేనప్పుడు, గౌరవంగా విడిపోవడమే మంచిది"

"అట్లా జరగటం లేదు కనుకనే ఇంటా బయట శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతున్నాయి"

"ఇది శాంతి భద్రతల సమస్యా! నీ లాంటి పక్షపాతపు మనుషుల వల్లే గొడవలు జరుగుతయి" అంటూ విసుగ్గా వెళ్ళింది.

ఆనాడే అర్థమయింది. ప్రశాంతత అనేది ఇరువురికి చెందినదని. అర్ధ నిమిలిత నేత్రాలతో నా అంతరంగాన్ని స్వాగతించింది. నా రక్తంలో హిమోగ్లోబిన్‌లా కలిసిపోయింది. నా లోపలి అల్సర్స్‌పై లేపనంగా మారింది. బలహీనమైన నా మనస్సుకు ఎనగర్రగా నిలిచింది. ఇప్పుడు నేను పునాది లేని భవంతిని. దాడి చేయడమో, భరించటమో అనివార్యమైన లోకంలో నేనున్నానని భరోసా ఇచ్చేదెవరు? బాబును సాదటం ఎలా? భవిష్యత్తు ఎలా? అనేక ప్రశ్నలతో నిద్రకు వెలియై, మాత్రకు దగ్గరై పడిపోయిన. అలా ఆ రాత్రి గడిచింది.

యధావిధిగా తెల్లారింది. నాలో నిబిడీకృతమైన ఆమె తలపులు నాకే పరిమితం. కనుక ఆమె స్మారకంగా సమాధి కట్టాలనుకున్నాను. అస్తికల్ని తీసుకొని మా ఊరికి బయల్దేరిన. బస్ బయల్దేరింది.




అనేక స్టేజీలు దాటింది. మధ్యలో ఒక చోట ఆగింది. ఏమిటా అని చూసేసరికి, ముందు అనేక వెహికిల్స్ ఆగి ఉన్నాయి. రద్దీగా ఉండే రాజీవ్ రహదారి, కొద్దిసేపటిలోనే నిలిచిన వాహనాలతో నిండిపోయింది. తెలంగాణ బంద్ అన్నారొకరు. ఆసక్తిగా బస్ దిగి వెళ్ళి చూసిన. చిన్నా, చితక, ముసలి, ముతక, యువకులంతా రోడ్డుపై సాముహిక పంక్తి భోజనం చేస్తున్నారు.

"వంటలకు పోయినట్లుంది" అన్నారొకరు.

**భుజానికి వేలాడుతున్న అస్తికలు బరువనిపించినయి. మా ఇద్దరి కలయికకు వేదికైన మోయు తుమ్మెద వాగువైపు అడుగులేసిన. ఆ నీటిలో అస్తికల్ని నిమజ్జనం చేయాలనే ఆశతో వడివడిగా అడుగులేసాను. చిన్నబోయిన తుమ్మెద దర్శనమిచ్చింది. ఎడారిని తలపించే వాతావరణం కనిపించింది. చెలిమ తీసి అందులో అస్తికల్ని వేద్దామనుకున్నా. కనుచూపుమేరలో ఇసుక రవాణా కనిపించింది. నీరు రాదని, ప్రయత్నం వృథా ప్రయాస అవుతుందని విరమించాను.**

"భోజనాలైనాంక బస్సులు పోతయి" ఇంకొకరన్నారు.

"జై తెలంగాణ" అని కొందరన్నారు.

నాకు చిత్రమనిపించింది. నిర్మాణాత్మక శాంతియుత నిరసనంటే ఇదేనేమో అనిపించింది. తిరిగి బస్సులోకి వచ్చి కిటికీకి తల ఆనించిన. కొద్దిసేపటికి బస్సు కదిలింది. బస్సు దిగి మా పెద్ద బాపు కొడుకులను పిలిపించిన. ముందే చెప్పిన కనుక వాళ్ళందరు నా కోసం ఎదురుచూస్తున్నరు. అందరు అందరు వచ్చిండ్రు. అందరం కలిసి ఊరు మొదట్లో ఉన్న వలసలోని కుంట వైపు వెళ్ళినం. "తూం" మీద కాసేపు కూర్చున్నాం.

"సమాధి ఎక్కడ కడదాం అనుకుంటున్నవు"

"ఆమె ఇంటి జాగలో కడదామనుకుంటున్న"

"ఊరు పెద్దగయింది. ఆమె ఇంటి స్థలంలో సగం రోడ్డుల కలిసిపోయింది. ఉన్న ఇల్లు కూలిపోయింది. ఇప్పుడక్కడ సమాధి కట్టాలంటె సర్పంచ్‌ను అడగాలె"

చక్కగా వెళ్ళి సర్పంచ్‌ను కలిసినం. విషయం వివరించినం. సమాధి కట్టడాన్ని సర్పంచ్ వ్యతిరేకించిండు.

"ఎందుకు" అడిగాను.

"ఇప్పుడా ఇంటి ముందు నుంచి పెద్ద రోడ్ పోతుంది. అక్కడ చౌరస్తా అయింది. బస్టాండ్ అయింది. పొద్దనక, మాపనక జనం తిరుగుత ఉంటరు. నువ్వు జాగను అమ్ముతానంటె చెప్పు. నేనే కొంట. లేదంటే గ్రామ పంచాయితికి ఇనాంగా రాసి ఇయ్యి. ఆమె పేరు మీద ఏదో ఒకటి కట్టిస్త. సమాధి కట్టడానికి మాత్రం ఒప్పుకోను. అక్కడ సమాధి కడితె చూడడానికి ఇబ్బందిగా, బెరుకుగా ఉంటది. లేదంటే నువ్వే రెండు దుకాణాల కోసం షటర్స్ వేయి. ప్రతి నెల కిరాయ నేనే ఇస్త. కట్టించలేనంటె చెప్పు. నేనే కట్టిస్త. ఒకటి నా పేర, మరొకటి నీ పేర రిజిష్టర్ చేయిస్త. అనవసరమైన సెంటిమెంట్స్ పెట్టుకోకు. అభివృద్ధి చెందు. అవస్థలపాలు గాకు" సలహా ఇచ్చాడు సర్పంచ్.

"నువ్వు చెప్పినట్లు వింటె జరిగే అభివృద్ధి వల్ల ఎవరికి ఎక్కువ లాభం వస్తదో ఆలోచిస్తే తెలుస్తుంది. నాది అభివృద్ధి సమస్య కాదు. అస్తిత్వ సమస్య. ఇక్కడ సమాధి కడితె, ఆమె ఈ ఊరి ప్రజల దృష్టిలో బతికి ఉంటదని నా ఆశ"

"ఇప్పుడచ్చి ఈ విధంగా మాట్లాడడం బాగా లేదు. ముప్పై ఏండ్ల క్రితం మీరిద్దరు కలిసి లేచిపోయినపుడు ఈ ఇల్లు ఊరి చివర ఉండేది. ఊరు పెరగడం వల్ల మధ్యకు వచ్చింది. ఈ కొంపల సర్కార్ తుమ్మ మొలచింది. తొండలు గుడ్లు పెట్టినయి. రోడ్డు ఏసినపుడు కూలిన ఇంటి శిథిలాలను నేను ఎత్తిపోసిన. ఇప్పుడది సెంటర్ అయింది. సెంటర్‌లో సమాధి కడతా అంటె ఎట్ల?"



"రోడ్డు వెడల్పులో మా ఇంటి జాగ పోయింది. ఆ విషయాన్ని మాకు చెప్పాల్సి ఉండె. కూలిన గోడలను ఎత్తిపోసి మాకేదో మేలు చేసినట్లు చెపుతున్నారు. అది మీ డ్యూటి. ఇప్పుడున్న జాగను మాకిష్టం వచ్చిన రీతిలో కాకుండా, మీరు చెప్పినట్లు వాడు కొమ్మంటె ఎలా? మా జాగకు నన్ను పరాయివాణ్ణి చేస్తున్నారు"

"ఊరి బాగు కోసం నేను మాట్లాడుతున్న. ఆ జాగ నీది కాదంటలేను కదా"

"ఇప్పుడు మీరు పర్మిషన్ ఇస్తున్నారా లేదా?"

"గ్రామ పంచాయితీ మీటింగ్ సమస్యను పెట్టి చర్చించి, ఏకాభిప్రాయాన్ని సాధించి మీకు చెబుత"

"ఏకాభిప్రాయం అయ్యే పనేనా? పర్మిషన్ ఇవ్వడం మీకు ఇష్టం లేదని దీంతో తెలిసిపోయింది" అంటూ లేచి వచ్చిన.

చర్చ జరుగుతున్నంతసేపు ప్రేక్షక పాత్ర వహించిన బంధుజనం వద్ద సెలవు తీసికొని బయల్దేరిన. భుజానికి వేలాడుతున్న అస్తికలు బరువనిపించినయి. మా ఇద్దరి కలయికకు వేదికైన మోయు తుమ్మెద వాగువైపు అడుగులేసిన. ఆ నీటిలో అస్తికల్ని నిమజ్జనం చేయాలనే ఆశతో వడివడిగా అడుగులేసాను. చిన్నబోయిన తుమ్మెద దర్శనమిచ్చింది. ఎడారిని తలపించే వాతావరణం కనిపించింది. చెలిమ తీసి అందులో అస్తికల్ని వేద్దామనుకున్నా. కనుచూపుమేరలో ఇసుక రవాణా కనిపించింది. నీరు రాదని, ప్రయత్నం వృథా ప్రయాస అవుతుందని విరమించాను. ముప్పది ఏండ్ల క్రితం మేం తిరగాడిన ప్రదేశాల కోసం వెతికాను. ఆనవాళ్ళు గుర్తు పట్టలేనంతగా పరిసరాలు మారినయి. నిరాశ, నిస్పృహలతో చేతిలోని అస్తికలు జారి కిందపడ్డయి. చివరి భౌతిక వనరు నేలపాలైంది. పదార్థం మట్టిలో కలిసింది. భావం మదిలో నిలిచింది.

ఆమె జ్ఞాపకాల్ని మోసుకుంటూ బస్సు కోసం బయల్దేరిన.

**ఆ ప్రాంత రూపురేఖలన్ని మారిపోయినయి. సర్పంచ్ చెప్పిన సంగతి నిజమేననిపించింది. ఆమె నివసించిన ఇంటివైపు అడుగులేసాను. రెండు గదుల ఇల్లు, ముందు కాస్త జాగ ఉండేది. వాకిలిరోడ్డు వెడల్పులో భాగమైంది. కూలిన ఆ ఇల్లు రోడ్డుమీదే ఉన్నట్లుంది. కూలిన శిథిలాల్లో ఆమె దర్శనమిచ్చింది. ఆ జాగలో ఆమె విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనిపించింది.**



దారి పొడవునా ముప్పది ఏండ్ల చరిత్ర తవ్విపోసుకున్న. ఆనాటి పల్లెలో మా ప్రేమ ప్రతిపాదన సంచలనం సృష్టించింది. చాలా మంది వ్యతిరేకించారు. నేటి డేటింగ్‌లు నాడు లేవు. సంపద కూర్చిన సదుపాయాల్లో తేలుతూ, రొమాన్స్‌ను ఎంజాయ్ చేసే అవకాశం లేదు. బడి సమయంలోనే ప్రేమ పాఠాలు వల్లెవేసే వాళ్ళం. చదువుకున్న చోటనే, ఒకర్నొకరం తెలుసుకొనేవాళ్ళం. బడి తర్వాత ఇంటి చాకిరీతో ఆమె, పేద చేతుల్తో నేను మమ్మల్ని మేమే మరచిపోయేవాళ్ళం. చదువుకున్న చోటనే, ఒకర్నొకరం తెలుసుకునేవాళ్ళం. అగ్రవర్ణంతో నేను, ధవళ వర్ణంతో ఆమె, నలుపు ఛాయతో నేను, బీద ఛాయతో ఆమె కలిసిపోయాం. విషయం బడి నుండి వాడకు, వాడ నుండి ఇంటికి చేరింది. ఊరంతా అట్టుడికింది. చాలామంది వ్యతిరేకించారు. కొంతమంది పెద్దలు షరతులతో కూడిన కాపురానికి అనుమతించారు. "కాపురం చేసినన్ని రోజులు చెయ్యి, నచ్చనినాడు వచ్చేయ్" అని మా నాయన హుంకరించాడు. ఆ రోజే మేం ఊరు విడిచాం.

ఆలోచనల్లోనే బస్‌స్టాండ్ వచ్చింది. ఆ ప్రాంత రూపురేఖలన్ని మారిపోయినయి. సర్పంచ్ చెప్పిన సంగతి నిజమేననిపించింది. ఆమె నివసించిన ఇంటివైపు అడుగులేసాను. రెండు గదుల ఇల్లు, ముందు కాస్త జాగ ఉండేది. వాకిలిరోడ్డు వెడల్పులో భాగమైంది. కూలిన ఆ ఇల్లు రోడ్డుమీదే ఉన్నట్లుంది. కూలిన శిథిలాల్లో ఆమె దర్శనమిచ్చింది. ఆ జాగలో ఆమె విగ్రహాన్ని ప్రతిష్ఠించాలనిపించింది. అది కూడా సాధ్యమైతదో లేదో! అది మా ప్రాంతం. మధ్యలో సర్పంచ్ రావడం, అభివృద్ధిని చూపి ఈ ప్రాంతం అందరి కోసం ఉపయోగపడాలనడం చిత్రమనిపించింది. ఆ మేరకు నేను పరాయివాణ్ణి కావడం ఆందోళన కలిగించింది. ఇగ అక్కడ ఉండలేక వెనక్కి మరలిన. ఎవరైనా తెలిసినవారు కనపడుతరేమోనని చూసిన. ఇంతలో బస్సు వచ్చింది. కిటికీ పక్క సీటుపై కూర్చొన్న. ఆ ఇంటిలో చిక్కుకున్న నా గుండెను గమనించని డ్రైవర్, ఎక్స్‌లేటర్ బలంగా నొక్కాడు. నిలువునా చీలింది. అచేతనంగా కళ్ళు మూసుకున్నాను.

ఇంట్లో నేనొంటరిని. ఆఫీస్‌కెళ్ళి రావడం తప్ప వేరే వ్యాపకం లేదు. నా పరిస్థితి హోటల్ మే ఖానా, మసీద్ మే సోనా అన్నట్లుంది. నా నిర్లక్ష్యం, అలసత్వం వల్ల బాబు ఇబ్బంది పడకూడదని హాస్టల్‌లో చేర్పించాను. నాకిప్పుడు విరామం అధికం. విరామంలో ఆమె జ్ఞాపకాలు చుట్టుముట్టేవి. అందుకే ఆఫీస్‌లో ఎక్కువ సమయం గడపసాగిన. మొదటి నుండి బయటి సమాజంలో గడపడం నాకిష్టమే. కాని ఆమె నన్ను ఇంటికి కట్టేసింది. అదొక జీవితావసరమని త్వరలోనే గ్రహించాను. అందులోని మధురిమను, ఆమెతో కలిసి సేవించాను. అలాంటి వేళల్లో మా పరిచయపు మొదటి రోజుల గురించి చర్చ వచ్చేది. ఆ చర్చల్లో మా భయాలు, తెగింపులు, అమాయకత్వాలు, ఒకటేమిటి అన్నీ గుర్తుకొచ్చేవి. అలాంటి ఒక రోజున

"మన విషయం తెలిసిన మీ అమ్మ ఏమంది" అడిగిందామె.

"మీ అమ్మ ఏమంది" అడిగాను నేను.

"చుట్టుపక్కలవాళ్ళు ఏమనుకుంటున్నరో" సందేహం వెలిబుచ్చింది.

"ఊరంతా గుసగుస లాడుతున్నట్లుంది" అనుమానంగా అన్నాను.

"ఇవన్నీ జరుగుతాయని తెలిసే కదా మనం ముగ్గులో దిగింది" గడుసుగా అంది.

ఆ విధంగా మా మధ్య హాస్యం పండేది. ఆనందంగా గడుస్తున్న జీవితంలో ఆమె అనారోగ్యం హైతీ భూకంపంలా వచ్చింది. ఆమెను కాపాడుకోవడంలో అశక్తుణ్ణయ్యాను. వైద్యానికి నా సంపాదన సరిపోలేదు. ఆ క్రమంలో నేను అనేక నిజాలు తెలుసుకోగలిగిన. అసమానత్వం ప్రాంతాల మధ్య, వ్యక్తుల మధ్య వ్యవస్థీకృతమై విలసిల్లడం నా అనుభవంలోకి వచ్చింది. ఇలాంటి విధానాల పట్ల బలమైన నిరసన తెలపాలనే నిర్ణయానికి వచ్చిన. అలా చేస్తే వేదనకు దూరంగా ఉంటూ, సమాజానికి చేరువ కాగలననే దృఢ నమ్మకం కలిగింది. •

## రచయితలకు సూచనలు!

- * మీ రచనలను కాగితాలకు ఒకవైపున మాత్రమే రాయాలి.
- * జిరాక్స్ కాపీలను పరిశీలనకు స్వీకరించలేం.
- * మీ రచనతోపాటు పూర్తి అడ్రసు రాయాలి. పిన్‌కోడ్ నెంబరు తప్పనిసరిగా ఉండాలి.
- * అనువాద రచనలకి మూల రచయిత అనుమతి పత్రం జతచేయాలి.
- * మీ రచన ఇదివరకు ఎప్పుడూ, ఎక్కడా ప్రచురితం, ప్రసారం కాలేదన్న హామీపత్రం జతపరచాలి.
- * ప్రచురించని రచనల్ని తిరిగి పొందాలనుకునేవారు తగినంత పోస్టేజీ స్టాంపులు అంటించిన సెల్ఫ్ అడ్రసు కవరు విధిగా జతపరచాలి.
- * రచనల ప్రచురణకు సంబంధించి ఫోన్‌లో ఎలాంటి సంప్రదింపులకు తావులేదు.
- * ఆరోగ్యకరమయిన హాస్య, వ్యంగ్య రచనలకి ప్రత్యేక ప్రాధాన్యం ఉంటుంది.
- * మీ రచనలు పంపించవలసిన చిరునామా:

**ఆదివారం వార్త**
ఎడిటర్
'వార్త' తెలుగు దినపత్రిక
లోయర్ ట్యాంక్‌బండ్
హైదరాబాద్ - 500 080